విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 10, డిసెంబరు -2024 4 పేజీలు

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు

విశాలాంధ్ర-గుడ్లూరు : గుడ్లూరులోని మండల కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరైన ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తహసిల్దార్‌ను ఆదేశించారు.గత కొన్ని వారాలుగా పబ్లిక్ గ్రీవెన్స్‌లో కార్యాలయానికి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటికి పరిష్కారం కోసం తీసుకున్న చర్యల గురించి అధికారులు నుంచి వివరణ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టెలి కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి కందుకూరు నియోజకవర్గంలో రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చూడాలని కోరారు.గత వైసీపీ ప్రభుత్వంలో భూ రీ సర్వే పేరిట చాలా అక్రమాలు జరిగాయని వాటి పరిష్కారం కోసం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే అర్జీలను 30 రోజుల్లోపు పరిష్కరించే విధంగా చూడాలని అధికా రులు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చే ప్రతి

2

లైంగిక వేధింపుల నివారణకు కృషి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు భవనంలో ఉమెన్స్ సెల్ అధ్వయంలో లైంగిక వేధింపుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ కె. సునీత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అలాగే, విశిష్ట అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ కం సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, కే. వాణి కార్యక్రమానికి హాజరై, ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ, లైంగిక వేధింపుల నివారణకు ప్రతి వ్యక్తి సానుకూల దృక్పథంతో ఉండాలని, చట్టాలను గౌరవించడంతోపాటు సంబంధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి, సురక్షిత గౌరవప్రదమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి మీద ఉందన్నారు. అలాగే, వేధింపుల బారిన పడే వారికి న్యాయం అందించేందుకు విశ్వవిద్యాలయం అనుసరించాల్సిన చర్యల గురించి వివరించారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ సర్వీసెస్ జడ్జ కం సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్

2

అదాని అక్రమలపై పార్లమెంటరీ జేపీసీ కమిటీ ఏర్పాటు చేయాలని

నెల్లూరు గాంధీ విగ్రహం వద్ద సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఆదాని అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరులోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలన్నారు. గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలన్నారు. గౌతం అదానిపై అమెరికా న్యాయస్థానంలో కేసు నమోదైనందున కేంద్ర ప్రభుత్వం గౌతం ఆదానిని వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆదానీ గ్రూప్ కంపెనీల అవినీతి తప్పిదాలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఉండటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం దాని అవినీతి అక్రమాలపై విచారణకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మణిపూర్ ఘటనలపై పార్లమెంట్లో చర్చ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రధానితో చేసుకున్నటువంటి చీకటి ఒప్పందాలు అన్నిటిని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నేడు దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని ప్రభుత్వం వెంటనే తగిన చర్య తీసుకోకపోతే దేశవ్యాప్తంగా మరింత ఉధృతంగా పోరాటాన్ని చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సంసిద్ధంగా ఉందన్నారు. సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ ఆదానికంపెనీ చేసిన అవినీతి అక్రమాలపై అమెరికాలోని న్యూయార్క్ ఈస్ట్ డిస్ట్రిక్ట్ లో కోర్టులో అవినీతి అక్రమ కేసులు నమోదయాయని ఇందులో ముఖ్యంగా విద్యుత్ ఒప్పందాల కోసం దాదాపు2100 కోట్లు నాలుగు రాష్ట్రాలలో అతని లంచంగా ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి అందులో ఆంధ్రప్రదేశ్లో అత్యధిక భాగం 1750 కోట్లు గతంలో పరిపాలనలో ఉన్న వారికి ముడుపులుగా అప్పజెప్పినట్లు తెలుస్తోంది దాని ఫలితంగా రాష్ట్ర ప్రజలపై 25 సంవత్సరాల పాటు లక్ష కోట్ల మేరకు విద్యుత్ చార్జీల భారం పడనున్నదని దీనిపైన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇటు అదాని, పాలకులపై తక్షణం కేసులు నమోదు చేసి వారిచట్టబద్ధంగా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

మహిళా సంఘం నాయకురాలు వినోదం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర దేశానికి దేశ ప్రజలకు ముఖ్యంగా తెలుగు ప్రజలకు అన్యాయం చేసినటువంటి అదా నీలాంటి వారిని రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వాలపై ప్రజలు పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి గతంలో ఉన్న ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. గత ప్రభుత్వం చీప్ లిక్కర్ పేరుతో ప్రజల ప్రాణాలను హరిస్తే నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మద్యం ధరను తగ్గించామని ఏరులై పారుస్తూ ముఖ్యంగా నివాస ప్రాంతాలలో ఇష్టం వచ్చినట్లుగా మద్యం షాపులు అనుమతించి మద్యం వ్యాపారాన్ని విచ్చలవిడిగా సాగిస్తున్నదన్నారు. మంచినీటికి మాత్రం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కానీ మద్యానికి మాత్రం అడ్డు లేకుండా పోయిందని ఆమె అన్నారు. ముఖ్యంగా

2

కాంగ్రెస్ పార్టీలో చేరిన వైయస్సార్ నగర్ వాసులు

ఘనంగా 77వ సోనియాగాంధీ జన్మదిన వేడుకలు పార్టీ బలోపేతంపై దృష్టి

క్యాడర్ కు దశ దిశ నిర్ణయించిన డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :వైయస్సార్ నగర్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళలకు చీరలు పంపిణీ, వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు.సోనియాగాంధీ దేశం కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన వీర వనిత అని కొనియాడారు. సోనియాగాంధీ కుమారుడు రాహుల్ గాంధీ, ప్రియాంక దేశం కోసం నిరంతర శ్రమించే కుటుంబం గా ప్రసిద్ధికెక్కిందని కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉడతా వెంకట్రావు యాదవ్ మాట్లాడుతూ యూపీఏ గవర్నమెంట్‌లో జాతీయ ఉపాధి ఆహార పథకం రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ లాంటి చట్టాలు తెచ్చి దేశాన్ని బలోపేతం చేసిన గొప్ప మహిళని కొనియాడారు. నెల్లూరు రూరల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఫయాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాబోవు తరాలకు భవిష్యత్తునిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ముఖ్య వ్యక్తులుగా ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి మైనారిటీ అధ్యక్షుడు అల్లావుద్దీన్, మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్ భాష లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ అడ్వకేట్ కే.సంజయ్ కుమార్, సోషల్ మీడియా హుస్సేన్ భాష,లీగల్ సెల్ అడ్వకేట్ సుధీర్ ఇర్ఫాన్ కిషోర్ బాబి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ : కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభా గంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తా మని కమిషనర్ సూర్యతేజ తెలిపారు.నగర వ్యాప్తంగా రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టే కార్యక్రమం వేగవంతం చేస్తున్నామని, అవసరమైన అన్ని ప్రాంతాల్లో ప్రకాశవంతమైన వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని కమి షనర్ తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను నియంత్రిం చడంలో భాగంగా ఇప్పటివరకు సుమారు 150 పశువులను గోశాలకు తరలించామని, రోడ్లపై పశువులను వదిలేస్తే తప్పని సరిగా తరలిస్తామని కమిషనర్ హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదు దారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 %డ% 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ -8, హౌసింగ్ -8, రెవెన్యూ - 1, పబ్లిక్ హెల్త్ - 1, టౌన్ ప్లానింగ్ - 12, మొత్తం 30 ఫిర్యాదులను అందుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు గాంధీ విగ్రహం వద్ద సీపీఐ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

ఆరునెలల క్రితం ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తర్వాత నిత్యం మహిళలపై అత్యాచారాలు జరుగుతున్న పాలకులు స్పందన మాత్రం లేదని అదే విధంగా ఎన్నికలకు ముందు మహిళలకు ఉచిత బస్ సర్వీసులు అని చెప్పి ఓట్లు వేసుకుని గెలిచి అధికారంలోకి వచ్చి నేటి వరకు ఆ విషయమే పట్టనట్లుగా పాలకుల వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదానిపై కేసు నమోదు చేసి తక్షణం అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు, జిల్లారైతుసంఘంఅధ్యక్షులు శాన్వాస్,సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్,ఏఐటీయూసీ గౌరవఅధ్యక్షులుఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్న, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివం, నెల్లూరు నగర మహిళా సంఘంనాయకురాలు వనజ, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ముక్తియార్, ఏఐవైఎఫ్ నెల్లూరు నగర నాయకుడు మధు, సిపిఐనగర సమితి నాయకులు కృష్ణదేవరాయ, ప్రత్యూష, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్‌లతో పాటు యువజన, మహిళ,విద్యార్థి,సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు

(మొదటి పేజీ తరువాయి)

అర్జీ ను క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా అర్జీదారులకు పరిష్కారం చూపే విధంగా అధికారులు పనిచేయాలని, చిన్నచిన్న సమస్యల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వరం న్యాయం జరిగే విధంగా చూడాలని అధికారులు ఆదేశించారు.అధికారులు ప్రజల కోసం బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, అధికారులకు ఇచ్చిన అర్జీలకు పరిష్కారం కాకపోతే నేరుగా తమ కార్యాలయం వద్దకు వచ్చి తనను కలిసి ఫిర్యాదు చేయవచ్చునని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు.గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరు కాని ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఎంపీడీవోకి సూచించారు.. గ్రీవెన్స్ కార్యక్రమానికి రాని 11 శాఖ అధికారులకు మెమోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ జి స్వర్ణ, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి బి రవికుమార్, ఎంవిఈఓ గోవర్ధన్, విద్యుత్ అధికారి శ్రీనివాసులు, గుడ్లూరు సర్పంచ్ పాలకుర్తి శంకర్,అంగన్వాడి సూపర్వైజర్ నీలాంబరి, హౌసింగ్ ఏఈ సుబ్బారావు,ఏపీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నివారణకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సర్వీసెస్ అథారిటీ కె.వాణి మాట్లాడుతూ, లైంగిక వేధింపుల సమస్యను పరిష్కరించడంలో చట్టాలకు ఉన్న ప్రాధాన్యాన్ని వివరించారు.ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం అందించడంలో చట్టపరమైన వ్యవస్థలను ఎలా వినియోగించుకోవాలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా, విద్యార్థులు, మహిళలు, ఆఫీస్ సిబ్బంది తమ భద్రతకు సంబంధించిన అంశాల్లో నైతిక చట్టపరమైన సహకారాన్ని కోరడంలో వెనుకడగువేయకూడదని అన్నారు.అలాగే, లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించబడుతున్న ఉచిత న్యాయసహాయం గురించి వివరించి, అవసరమైన వారికి ఎల్లప్పుడూ సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో చట్టపరమైన అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉందని ఆమె స్పష్టం చేశారు.కార్యక్రమానికి అధ్యక్షతగా వ్యవహరించిన ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ, లైంగిక వేధింపుల నివారణకు అవగాహన కార్యక్రమాలు చాలా కీలకమని, ఈ కార్యక్రమాలు విద్యార్థులు సిబ్బంది మానసిక రక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు.విశ్వవిద్యాలయం సురక్షిత వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతిష్టాత్మక చర్యలు తీసుకుంటుందని, ఈ మేరకు ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు, అవగాహన సమావేశాలు, ఫిర్యాదు పరిష్కార విధానాలను అమలులోకి తెస్తామని తెలిపారు. తదుపరి, ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నెరవేర్చడంతో పాటు సహచరుల పట్ల గౌరవాన్ని ప్రదర్శించాలని, సమాజంలో లైంగిక వేధింపుల సమస్య పూర్తిగా తగ్గేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, ఆచార్య సుజా ఎస్ నాయర్, అజమత్ జోహార, జి.మేరీ సందీప డాక్టర్ జి.విజయలక్ష్మి, డాక్టర్ పి. త్రివేణి, అధ్యాపకులు విద్యార్థులుపాల్గొన్నారు.

పశువులు రోడ్లపై సంచరిస్తే గోశాలకు తరలిస్తాం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. మంత్రి నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ల ఆదేశాల మేరకు పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రెండు బృందాల స్థానిక మద్రాస్ బస్టాండ్, ఆర్.టి.సి. బస్టాండ్, బి.వి. నగర్, సంతపేట ప్రాంతాల్లో సంచరిస్తున్న 5 పశువులను కల్లూరుపల్లి గోశాలకు సోమవారం తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్. మదన్ మోహన్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అర్ధరాత్రి పూట కూడా స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించి పశువుల సంచారంపై నిఘా ఉంచుతామని తెలిపారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక పెద్ద బజారు జంతు వధశాలను డాక్టర్ సందర్శించి నిబంధనలు పాటించాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. తెల్ల పశువులను వధించకూడదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీధుల్లో తిరిగే పందులను వాటి యజమానుల ద్వారా పట్టించి వాటి స్వస్థలాలకు తరలించారు. జనావాసాల మధ్య పందులను వదలకూడదని వాటి యజమానులకు తెలియజేశారు. నిబంధలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అర్జీల పరిష్కారంపై సత్వరం స్పందించండి-జాయింట్ కలెక్టర్ కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై సత్వరమే స్పందించాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీతో పాటు డిఆర్వో ఉదయ భాస్కర్‌రావు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులుప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.వెంకటేశ్వరపురం ఉర్దూ పాఠశాలలో టీచర్‌ను నియమించాలి. నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని వెంకటేశ్వరపురం ఉర్దూ పాఠశాలలో టీచర్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు జేసీకి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి ఉపాధ్యాయులు లేక పాఠశాల సక్రమంగా జరగడం లేదని,పాఠాలు బోధించేవారు లేక విద్యాబోధన కుంటుపడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉర్దూ టీచర్‌ను నియమించాలని వారు కోరారు.నెల్లూరు రూరల్ పరిధిలోని 12వ డివిజన్‌లో గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి.నెల్లూరు రూరల్ మండల పరిధిలోని 12వ డివిజన్ బీవీ నగర్ ప్రాంతంలో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని గిరిజనులు జేసీకి వినతిపత్రం అందించారు. తమ ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే దొరతోపు ప్రాంతంలో పెన్నా పొర్లుకట్ట భారీవర్షాలకు పొంగితే ఇళ్లన్నీ నీటిమునిగి ప్రజలు అవస్థలు పడుతున్నారని, వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 256 అర్జీలు వచ్చాయి . వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 130, మున్సిపల్‌శాఖకు సంబంధించి 22, సర్వేకు 12, పంచాయతీరాజ్‌శాఖకు 17, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 7 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డిఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిటిసి చందర్, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ సూపరిండెంట్ ఇంజనీర్ డి.వెంకటరమణ, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

పండ్లు కూరగాయలతో విలువ ఆధారిత పదార్థాల తయారీపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డా. బి. నీహారిక కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరులో పండ్లు, కూరగాయలతో విలువ ఆధారిత పదార్థాల తయారీపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతూ పండ్లు కూరగాయలు నందు పీచు పదార్థాలు, సూక్ష్మ పోషకాలు ప్రత్యేక న్యూట్రాస్యూటికల్స్ సమృద్ధిగా ఉంటాయన్నారు. మనం రోజువారీ తీసుకునే ఆహారం నందు సమగ్ర పోషణ కొరకు కనీసం 500 గ్రాముల పండ్లు మరియు కూరగాయలు కలిగి ఉండాలి. రాష్ట్రం నందు పండ్లు కూరగాయలు ఉత్పత్తి సమృద్ధిగా ఉన్నప్పటికీ, పండించిన పంటలో 30-40 శాతం వివిధ కారణాల వల్ల వినియోగానికి ముందే పాడైపోతుంది. ప్రస్తుతం పండ్ల ఉత్పత్తిలో 2 శాతం మాత్రమే ప్రాసెస్ చేయబడుతుంది. వీటికి విలువ జోడించుట వలన రైతులకు రెట్టింపు ఆదాయం పొందే అవకాశం ఉంది. సాంప్రదాయ లేదా ఆధునిక ప్రాసెసింగ్ పద్ధతులను ఉపయోగించడం ద్వారా, పండ్లు మరియు కూరగాయల ఉత్పత్తుల యొక్క నిల్వ జీవితం పెరిగి ఏడాది పొడవునా వినియోగానికి అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా గ్రామీణ స్వయం సహాయక మహిళకు,యువతకు చిన్న తరహా పండ్ల ప్రాసెసింగ్ ఆహార సంస్థల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. శిక్షణ కార్యక్రమంలో బాగంగా పండ్లతో జామ్, స్క్వాష్, టుట్టి ఫ్రూట్టి, చిప్స్, ప్రెసర్వ్, డ్రైడ్ ఫ్రూట్స్, క్యాండి, సాస్ తయారు చేసి చూపించారు. హాజరైనవారికి సర్టిఫికేట్లుఅంద చేశారు.

చెన్నుపాటి ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:యుటిఎఫ్ కందుకూరు ఆఫీసులో ఈ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా బాధ్యులు పాల్గొని వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఉభయ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా విజయం సాధించిన గోపీమూర్తి విజయాన్ని స్వీట్లు పంచుకుని యూటీఫ్ నాయకులు సెలబ్రేట్ చేసుకున్నారు.ఈ సందర్భంగా బాధ్యులు మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ రాష్ట్ర ఉపాధ్యాయ సంక్షేమం కోసం, విద్యారంగ అభివృద్ధి కోసం చెన్నుపాటి తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. చట్టబద్ధంగా ఈ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమం పురుడు పోసుకోవడానికి చెన్నుపాటి అనేక కష్టాలు పడ్డాడని మద్రాస్ హైకోర్టు తీర్పుతో ఉపాధ్యాయ ఉద్యమం ఏర్పడిందని అందుకే చెన్నుపాటిని ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు అంటారని వక్తలు కొనియాడారు. ఈ కార్య క్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష కార్యదర్శులు దామా కొండప నాయుడు, చిత్తారి వెంకటేశ్వర్లు,గొట్టిపాటి మాధవ, మక్కెన రమేష్ బాబు, మన్నం మాధవ రావు, హనుమంత రావు, ముప్పారాజు కోటేశ్వరరావు కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో ఎమ్మార్వోకి ఐదు అర్జీలు

విశాలాంధ్ర- కావలి రూరల్:కావలి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినములో ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ కు మండలంలోని ప్రజలు పలు సమస్యలపై వినతులు అందజేశారు ప్రజలు ఐదు సమస్యలపై అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా మా క్లయింటు మద్దుల శ్యామ సుందర్ యావన్మందికి బహిరంగపరచునది ఏమనగా. మాక్లయింటు తండ్రి గారైన మద్దుల వెంకటకృష్ణారావు గారిని మాక్లయింటు తరఫున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా నియమిస్తూ, అందలి అంశములకు లోబడి ఏజెంటుగా వ్యవహరించేందుకు మాక్లయింటు ది.21.09.2012న వ్రాతపూర్వక ఏర్పాటునుచేసిఉన్నాను. సదరు యేర్పాటు ది.08.11.2013న ఫైలు నెం.G1/2222/2013 గా ఇంపౌండు చేయబడినది. దరిమిలా నేటి కాలానికి మాక్లయింటు తండ్రి గారు ప్రస్తుతము వయోభారముచేత. కొన్ని వ్యవహారములను నిర్వర్తించుటయందు లోపము చేయుచున్నందున, వేరు మార్గము లేక సమర్ధవంతముగా మాక్లయింటు తరఫున వ్యవహారములను సదరు పవర్ ఆఫ్ అటార్నీ క్రింద నిర్వర్తించు విధుల నుండి మాక్లయింటు తండ్రి గారిని తప్పిస్తూ, ఇందుతో యావన్మందికి తెలియపరచడమైనది. కనుక నేటి మొదలు ఎట్టి విధమైనటువంటి లావాదేవీలు మాక్లయింటు తండ్రిగారి తో సదరు పై తెలిపిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని అనుసరించి చేసిన చెల్లుబాటు కానివని, సదరు లావాదేవీలకు మాక్లయింటు బద్ధుడుకాడని, అట్టి లావాదేవిల లోని ఏవిధమైనటువంటి విషయములు మా క్లయింటు యొక్క హక్కులను భంగపరచజాలవని, అన్యముగా వర్తించినవారు ముందస్తు మోసపూరిత కుట్రతో వ్యవహరించినవారని, చట్టపరమైన క్రిమినల్ చర్యలను సంబంధితముగా అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలను తీసికొనుటకు మాక్లయింటు ఇందుతో ప్రకటించుచున్నారు. కనుక ఈ విషయమై మాక్లయింటును సంప్రదించక ముందస్తు వ్రాతపూర్వక అనుమతి పొందక ఏటువంటి చర్యలనుచేపట్టిన, అవి చెల్లుబాటు కాని చర్యలు, ఈ బహిరంగ ప్రకటన భారతీయ చట్టములకు అందలి అంశములకు లోబడి తదనుగుణముగా ఇవ్వబడినది.

అనాసపరపు శశికాంత ఫణి, బి.హెచ్.టి.వి. ప్రసాదరావు, ఎం. శ్రీవిద్య, న్యాయవాదులు.
4వ లైను, పోలేరమ్మ గుడి వద్ద, ఏ.టి. అగ్రహారం, గుంటూరు. సెల్: 8074876238

చెన్నయపాలెంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర- కావలి రూరల్:కావలి మండల పరిధిలోని చెన్నయ పాలెంలో శనివారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ మెగా సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సర్వాయ పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య సిబ్బంది ఏఎన్ఎం సిహెచ్ సమత, కె పెంచల రావు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆ సమావేశానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

దస్తావేదు పోయినది

చెరుకూరి కొండమ్మ భర్త లేట్ పుల్లయ్య, నివాసము: భీమవరం గ్రామము, ఉలవపాడు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. నేను భీమవరం గ్రామం నుండి ఉలవపాడు గ్రామానికి దస్తావేదు జిరాక్సు కోసం పోవుతుండగా మార్గమద్యంలో నాయొక్క ఒరిజినల్ దస్తావేదు పోయినది. దస్తావేదు నెం. 1064/2010, ఈ దస్తావేదుల ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రసుకు గానీ, క్రింది ఫోన్ నెంబర్లకు గానీ తెలుపగలరు. తెలిపినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఫోన్: 9390398951, 9150580964

రేషన్ బియ్యం తరలించే వారిపై కఠిన చట్టాలు ఉపయోగించాలి

దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్

విశాలాంధ్ర -కావలి :కావలి :రేషన్ బియ్యం తరలించేవారిపై కఠిన చట్టాలు ఉపయోగించాలని దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఆర్‌డిఓకి వినతపత్రం అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ జిల్లాలో కావలికేంద్రంగా పెద్దపెద్దరైస్ మిల్లులు ఉన్నాయన్నారు. రైస్ మిల్లర్లు కొందరు చుట్టుపక్కల 4నియోజకవర్గాలలో బియ్యం సేకరించి బియ్యం లారీల ద్వారా కృష్ణపట్నంకు తరలిస్తున్నారని తెలియచేసారు. ఈబియ్యం ఇతరదేశాలలో మంచిగిరాకి ఉందని అక్కడ రూ.100 దాకా ధర ఉందని తెలిపారు. మనబియ్యానికి ఇతర దేశాలలో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ఇక్కడ అక్రమ దారులు ఎర్రచందనం దొంగిలించినట్లుగా సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్, కొందరు డీలర్లు బియ్యం అక్రమదారులతో మిలాఖత్‌అయ్యి రేషన్ బియ్యం తరలించుకొని పోయి కోట్ల రూపాయిలు గడిస్తున్నారని తెలిపారు. పట్టుకొన్న వాహనాలను పోలీసులు సీజ్ చేసిన వాహనాలను మళ్ళీ ఇవ్వకుండా చేయాలని పట్టుకొన్న వాహనం ఇక రాదని తెలియాలన్నారు. ఆ విధంగా కఠినచట్టాలను ప్రయోగించాలని తెలిపారు. ఏ మిల్లులో రేషన్‌బియ్యం దొరికితే ఆమిల్లు జప్తు చేయాలని తరచుగా అధికారులుదాడులు జరపాలని తెలిపారు. కఠిన చట్టాలు ప్రయోగిస్తే తప్ప ఈదందా ఆగదని తెలియచేసారు. ఈకార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, ఆలూరి బ్రహ్మయ్య, కందిపట్లరామదాసు, చెరుకూరి జనార్ధన్ పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు:మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన పురస్కరించుకొని మనుబోలు అంబేద్కర్‌నగర్‌లోని అంగన్వాడి భవనంలో పసి హృదయాల, గ్రామ పెద్దలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు కేకులతో పాటు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బల్ల హరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, ముస్లిం మైనార్టీ వర్గాలకు సరోజనహితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో దేశంలో ప్రజలను కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని గతంలోనూ అదే జరిగిందన్నారు. దేశం హాయిగా జిడిపి వృద్ధిరేటును ఘనమైన దిశగా హెచ్చించిన ఘనత కాంగ్రెస్ పార్టీకేనని దక్కుతుందన్నారు. అలాగని సర్వజనుల పక్షాన నిలబడి వాళ్ల ఆర్థిక ప్రగతి కాంగ్రెస్ పార్టీ అజెండాగా సంకల్పించి భారతదేశంలో పేద వర్గాలకు భూములు, ఉద్యోగాలు బ్యాక్లాగ్ పోస్టులు ఇవన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ ద్వారానే జరిగాయన్నారు. అంతేకాదు ఈ దేశంలో కుల గణన జరిగితేనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది అని గ్రహించి ఆ దిశగా దేశ ప్రజలను బాగుపరిచే ఉద్దేశంతో రాహుల్ గాంధీ దేశంలోనే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ముందడుగు వేస్తూ ఉన్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్ షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాజీ, శ్రీహరి ,మల్లికార్జునరావు, రమణయ్య ,సీనయ్య, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

చెంచుగానిపాలెంలో పెన్షన్లు పరిశీలన

విశాలాంధ్ర- కావలి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు అర్హులకు మాత్రమే అందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పెన్షన్లు పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం కావలి మండలంలోని చెంచుగానిపాలెం గ్రామ సచివాలయం పరిధిలోని పెన్షన్లు పరిశీలన చెయ్యాలని మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి తెలిపారు. కావలి మండలం చెంచు గాని పాలెంలో పెన్షన్స్ వెరిఫికేషన్ జరిగింది. అందులో భాగంగా ప్రస్తుతం ఉన్నటువంటి 396 పెన్షన్స్ అర్హులకు వస్తున్నాయా? లేదా అనే విషయం రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలన జరుగుతున్నది. ప్రతి జిల్లా నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామ పంచాయతీని తీసుకోవడం జరిగింది. నెల్లూరు జిల్లాకి సంబంధించి కావలి మండలంలోని చెంచుగానిపాలెం పంచాయతీని ఎంపీక చేసి ఇక్కడికి పది టీములను పరిశీలన అధికారులుగా పంపారు. సోమవారం చెంచుగాని పాలెం గ్రామ పంచాయతీలో పది టీముల అధికారులు పెన్షన్ పొందుతున్న వారి ఇంటికి వెళ్లి భౌతికంగా వారిని పరిశీలించి ఆఫీసర్ల వారి యొక్క మొబైల్‌లోని యాప్ ద్వారా ఫేస్, ఆధార్ ఆధారముగా వారిని గుర్తించి వారి యాప్‌లో సబ్మిట్ చేశారు.కొంతమంది లబ్ధిదారులు సమయానికి ఆ గ్రామంలో లేనందువలన మరుసటి రోజు అనగా రేపటికి వాయిదా వేశారు. మిగిలినవారు రేపు కూడా పరిశీలన చేసి పూర్తిస్థాయిలో ఈ యొక్క పరిశీలన కార్యక్రమాన్ని ముగించడం జరుగుతుందని సంబంధిత అధికారులైనా కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీదేవి తెలియజేశారు. పెన్షన్ల పరిశీలన కార్యక్రమంలో పరిశీలన అధికారి గోపి శ్రీనివాస్, అసిస్టెంట్ పరిశీలన అధికారి ఆర్ సురేష్, సపోర్టింగ్ అధికారి పి హరీష్, పంచాయతీ కార్యదర్శి బి విజయ పాల్గొన్నారు.

ఏపీలో అడాప్ట్‌ఎ హెరిటేజ్ పథకం కింద ఏవైనా కట్టడాలు ఎంపికయ్యాయా.?ఎంపి వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడాప్ట్ ఎ హెరిటేజ్2.0 పథకం కింద ఎంపికైన స్మారక చిహ్నాలు,స్థలాల వివ రాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. సోమవారం లోక్‌సభలో ఈ మేరకు అడాప్షన్ ఆఫ్ హెరిటేజ్ పథకంపై ఆయన పలు ప్రశ్నలు వేశారు. అడాప్షన్ ఆఫ్ హెరిటేజ్ పథకం ప్రారంభమైనప్పటి నుండి దేశవ్యాప్తంగా, ప్రత్యేకించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న స్మారక చిహ్నాలు,స్థలాల వివరాలపై ఆరా తీశారు. రాష్ట్రాల వారీగా, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వారసత్వ పథకం కింద 'ఆసక్తి వ్యక్తీకరణ' పొందిన వాటి వివరాలు కోరారు. అలాగే రాష్ట్రంలో ఆదర్శ స్మారక్ పథకం కింద ఉన్న స్మారక చిహ్నాల జాబితాను పొడిగించే ఆలోచన ఉందా అని ఆరా తీశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అడాప్ట్ ఎ హెరిటేజ్ 2.0 కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఏ రక్షిత స్మారక చిహ్నాన్ని ఎంపికచేయలేదని సమాధానమిచ్చారు. 2.0 కార్యక్రమం ద్వారా పర్యాటకుల అనుభవాన్ని మెరుగు పరిచి సరైన వసతులు కల్పించేలా అభివృద్ధి చేస్తారన్నారు. సందర్శ కులకు స్నేహపూర్వక వాతావరణం అందించేలా, రక్షిత స్మారక చిహ్నాల వద్ద వివిధ సౌకర్యాలను అభివృద్ధి చేస్తారన్నారు. ఒకవేళ ఏదైనా స్మారక చిహ్నాలు, లేదా ప్రాంతాలను ఈ పథకం కింద ఎంపిక చేయాలంటే సంబంధిత రాష్ట్రాలు లేదా సంస్థలు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుం దన్నారు. స్మారక చిహ్నాల రక్షణ ప్రతిపాదనలను పరిశీలించడం అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రస్తుతానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలాంటి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. వన్‌ఎమ్ ప్రోగ్రామ్‌లో భాగంగా పర్యాటక సౌకర్యాల పెంపుదల కోసం మొత్తం 100 ఆదర్శ్ స్మారక ప్రాంతాలను గుర్తించినట్లు కేంద్రమంత్రి సమాధానమిచ్చారు.

నెల్లూరు-చెన్నై హైవేని విస్తరించండి : తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కలకత్తా - చెన్నై జాతీయ రహదారి -16 నెల్లూరు నుంచి చెన్నై వరకు రహదారిని 4-లేన్ నుంచి 6-లేన్‌గా మార్పు చేయాలని ప్రత్యేక అధికరణ 377 ద్వారా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో ప్రస్తావించారు. ఇందులో బాగంగా ముఖ్యంగా కృష్ణపట్నం ఓడరేవు, శ్రీ సిటీ, మేనకూరు వంటి పారిశ్రామిక ప్రాంతాలుండడంతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉందని ఎంపీ గుర్తు చేశారు. పారిశ్రామిక రవాణా వృద్ధి కారణంగా భారీగా సరుకులు తరలించడంతో పాటు 4-లేన్ రహదారి పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి సరిపోవడం లేదని సభ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. దీంతో ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం పెరిగాయని వివరించారు. హైవే విస్తరణ చేయాల్సిన ఆవశ్యకత వుందని తెలిపారు.

విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసిన శ్రీ విశ్వనాథ స్వామి దేవస్థానం వద్ద సోమవారం సందర్భంగా విశ్వనాథ స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలకు సూర్తని కోటేశ్వరరావు సుమలత, ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తుల పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

పేద పిల్లల్ని అందుకుంటున్న దాతలకు ధన్యవాదాలు : గంధం ప్రసన్నాంజనేయులు

విశాలాంధ్ర -కావలి :కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు ,బియ్యం, ప్రతి నెలా పోస్టాఫీసు నందు నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ పేద పిల్లల్ని సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు,డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీలత దంపతులకు, డాక్టర్ పి పద్మజకి, డాక్టర్ పార్థసారథి రాజు -డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి,డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు,యమ్.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. పిల్లలందరూ మంచిగా చదువుకోవాలని, మీకు సహాయం అందజేస్తున్న దాతలకు, సంస్థకు మంచి పేరు తీసుకోని రావాలన్నారు.

జనార్ధన రెడ్డి కాలనీలో బాప్టిస్టు చర్చి పునః ప్రతిష్ఠ

విశాలాంధ్ర - నెల్లూరుసిటీ : వెంకటేశ్వరపురం జనార్ధన రెడ్డి కాలనీలో ఉన్న రెవరెండ్ కమతం దాస్ మెమోరియల్బాప్టిస్టు చర్చిపునః ప్రతుష్ఠ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ రాజశేఖర్ దాసరి మందిరాన్ని ప్రతిష్టించి, వాక్యపరిచర్య చేశారు. ఈ కార్యక్రమం స్థానిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ చంద్రలీల, సంఘ కాపరి శ్యాం అధ్యక్షతన జరిగింది.స్థానిక క్యయర్ వారు చక్కని గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమానికి క్రైస్థవ నాయకులు డాక్టర్ సురేంద్రబాబు, జీసస్ టీవీఎండి బర్నబాస్ స్థానిక పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు సుదర్శన్ రాజు, ఇశ్రాయేలు, సురేష్, నతానియేలు, హిమకర్, విజయసింహ తదితరులు పాల్గొన్నారు.

గానుగపెంటలో రెవెన్యూ భూ సమస్యలపై గ్రామసభ

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని గానుగపెంట గ్రామంలో ఎంపీపీ స్కూల్ దగ్గర రెవిన్యూ భూ సమస్యలు ప్రరిష్కరించేందుకు సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలు మేరకు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని టిడిపి నాయకులు కిలారి నరేంద్ర సమక్షంలో తాసిల్దార్‌కు అర్జీలు ఇచ్చి సమస్యలు త్వరతంగా పరిష్కరించేలా చర్యలు జరుగుతున్నాయన్నారు. టిడిపి నాయకులు కిలారి నరేంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను ఏనాడూ పట్టించుకొన పాపాన పోలేదు.. రైతులు అధికారుల చుట్టూ చెప్పులు అరిగేటట్టు తిరిగినా ఒక్క సమస్య కూడా పరిష్కరించలేద న్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రైతుల దగ్గరికే అధికారులను పంపించి సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. కావున మం డలంలోని రైతులు అందరు ఈ గ్రామసభలు ఉపయోగించు కోవాల్సిందిగా కోరారు.

ఎంపీ వేమిరెడ్డిని కలిసిన తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణంలోని కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ విష్కరణకు నెల్లూరు పార్లమెంటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచి పాతల మోషే తెలిపారు. ఎన్డీఏ కూటమి తరపున నెల్లూరు పార్ల మెంటు ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన తర్వాత తొలిసారిగా కందుకూరు రావడంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయానికి విచ్చేశారు. నియోజకవర్గం పరిధిలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకొని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలికినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసిన వారిలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర, గౌడపేరు ప్రసాద్ రావు, ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, కట్టా శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

దేశ సంపదను అదానికి దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం..సీపీఐ

విశాలాంధ్ర -కావలి :కావలి గౌతం అదానీ గ్రుప్ కంపెనీల అవినీతి కుంభకోణంపై సమగ్ర విచార జరిపించాలని సిపిఐ ఆద్వర్యంలో సోమవారం కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు దేశ వ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు కల్పించాలని సామాన్య ప్రజలపై మోపుతున్న భారాలు పెంచిన నిత్యవసర సరుకుల పెట్రోల్ ఢిజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏపి రాష్ట్రంలో అదాని అవినీతిపై కుంభ కోణంపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. గత ప్రభుత్వం హయంలో అదాని చేసుకొని ఒప్పందాలు అన్ని రద్దు చేయాలని అదానిపై అమెరికా న్యాయ స్థానంలో కేసు నమ్మెదైనందున విచారణ జరిపి కేంద్ర ప్రభుత్వం వేంటనే అరెస్టు చేయాలన్నారు. అవినీతి పర్వంలో భాద్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా జాయింట్ సెక్రటరీ సి రాజగోపాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు సిపిఐ కార్యదర్శి కె నాగారాజు నరసింహారావు బోసు తదితరులు పాల్గొన్నారు.

జనసేన వీర మహిళ కొప్పుల లక్ష్మీ దాతృత్వం

విశాలాంధ్ర -కావలి :నెల్లూరు జిల్లా కావలిలో స్థానిక చంద్ర బాబు నాయుడు కాలనీలో ఉన్న పేద ప్రజలకు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ అల హరి సుధాకర్ ఆదేశాలతో వీర మహిళ కొప్పులలక్ష్మి ఆధ్వర్యంలో వారికి నిత్యవసర సరుకులు వంట సామాగ్రి దుప్పట్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు వారికి ఆధార్ కార్డులు రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు నోచుకొని పరిస్థితి నెలకొందని జనసేన నాయకుల దృష్టికి తీసుకురాగా వారు స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. జనసేన నాయ కులకు వీర మహిళలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి నియో జకవర్గ కో ఆర్డినేటర్ సుధీర్ తిరుమలశెట్టి, కావలి నియోజకవర్గ ఐటీ కో ఆర్డినేటర్ బాలు పసుపులేటి, బోగోలు మండలం ప్రెసిడెంట్ వెంకటేష్, మస్తాన్, వినయ్ సుంకర, శ్రీను, కాలేబు,శ్రీహరి, మండ శ్రీను, వీర మహిళలు సాహితి, లక్ష్మి, హెలెన్, మాధురి, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి, పద్మ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి :లోక్‌సత్తా నేత మాలకొండా రెడ్డి

విశాలాంధ్ర -కావలి :అవినీతి వెతిరేక చట్టాలు పై అవగాహన పెంచుకొని మహాత్మా గాంధీ కలలు కన్నా అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్ సత్తా ఉద్యమ నేత యం.మలకొండా రెడ్డి కోరారు. డిసెంబరు 9 ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవంను సోమవారం పట్టణంలోనే పాత ఊరు మునిసిపల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అవినీతి నిరోధక చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. మాలకొండ రెడ్డి మాట్లాడుతూ అవినీతి వెతిరేక చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు .మన దేశ ఆర్థిక, రాజకీయ, సామజిక పురోగతికి అవినీతి ఒక ప్రధాన అవరోధము అని తెలిపారు. ముఖ్యంగా అవినీతిని నియంత్రించడానికి కేంద్ర స్తాయిలో సివిసి,సిబిఐ, లోక్ పాల్ రాష్ట స్తాయిలో ఎసిబి, సిఐడి, లోకాయుక్తా ద్వారా అవినీతిని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. భారత ప్రభుత్వం అవినీతిని నిర్మూలించడానికి జాతీయ అవినీతి అవినీతి కమిషన్ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినారు లంచం ఇవ్వడము తీసుకోవడము నేరం అని తెలిపారు. పెరుగుతున్న అవినీతిని నియంత్రణ చేయడానికి ప్రజా ప్రతినిధులు, పౌర సంస్థలునిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి సుబ్బారావు అధ్యక్షత వహించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి బాధ్యతాయుతంగా ఎదగాలని కోరారు. ఈ సదస్సులో ఉపాధ్యాయులు మధుసూదన్ రావు లక్ష్మి ప్రసూన విద్యార్థులు పాల్గొన్నారు.

మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన ముత్తుకూరు ముస్లింలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆహ్వానం మేరకు సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్ ప్రమాణ స్వీకారోత్సవానికి జాతీయ మైనార్టీ నాయకులు అబ్దుల్ షఫీ ఉల్లా, ముత్తుకూరు మండలం మైనారిటీ నాయకులు షేక్ మహబూబ్ బాషా షేక్ ఫరీద్ లు కలిసి అభినందించారు.ఈ సందర్భంగా గౌరవనీయులు మౌలానా ముస్తాక్ అహ్మద్ అర్హులైన మైనార్టీల అందరికీ వారి వారి అర్హతలను బట్టి మైనార్టీ రుణాలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడతానని నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

సర్వేలను వేగవంతం చేయండి :కావలి ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి

విశాలాంధ్ర- కావలి రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హౌస్ హెూల్డ్ సర్వేను ప్రారం భించింది. దాదాపుగా కావలి రూరల్ మండలం నందు 98 శాతం హౌస్హోర్డ్ సర్వేను పూర్తి చేశారు. మిగిలింది కూడా మంగళవారం లోపల పూర్తి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు కూడా వాళ్ల హౌస్ హెూల్డ్ సర్వే జరిగినచోట స్థానిక సచివాలయం సిబ్బంది ద్వారా సర్వే చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. అదే విధంగా రూరల్ పంచాయతీలలో ఉన్న పరిశ్రమలను వ్యాపార సంస్థలను ఎమ్మెస్ ఎంఇ యాప్‌లో స్థానిక పంచాయతీ కార్య దర్శులు సర్వే చేస్తున్నందువలన తప్పనిసరిగా అక్కడ ఉన్నటువంటి వ్యాపార సంస్థలు అందరూ కూడా యం.యస్.యం.ఈ యాప్‌లో వారి వివరాలను నమోదు పరుచుకొనవలెనని సూచించారు. ఇది ప్రభుత్వాలు తప్పనిసరిగా చేయవలసిందిగా ఆదేశించిన క్రమంలో గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో ఈ సర్వేను నిర్వహిస్తారన్నారు. ఇంకా సర్వేలో నమోదు చేసుకొని సంస్థలు అన్నీ కూడా దయచేసి మంగళవారం సాయంత్రం లోపల ఆ వివరాలను సంబంధిత స్థానిక పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శులకు ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. మిస్సింగ్ హౌస్ ఓల్డ్ వివరములను సంబంధిత యాప్‌లో త్వరితగతిన నమోదు చేసి పూర్తి చేయవలసిందిగా వారిని ఆదేశించారు. ఇప్పటికే ఈ సర్వేలు మొదలయ్యి వారం రోజులు అయినం దువలన మండల ప్రోగ్రెస్ కూడా చాలా తక్కువ ఉన్న కారణంగా అందరు పంచాయతీ కార్యదర్శులు ఈ విషయంలో శ్రద్ధ వహించి మంగళ వారం సాయంత్రం నాటికి పూరిస్థాయిలో మూడు సర్వేలు పూర్తి చేయవలసిందిగా సూచించారు. దీనితోపాటు స్వర్ణ గ్రామపం చాయతీ వివరములను ఆన్లైన్ చేయించడం,యన్‌పిసిఐ అకౌంట్లుకు ఆధార్‌ను జతపరిచే వాటిలో మిగిలి ఉన్నవి పూర్తి చేయించవలసిందిగా అందరు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు.

అదానీని అరెస్టు చేసి విచారణ జరపాలి : సీపీఐ

విశాలాంధ్ర-ముత్తుకూరు :తప్పుడు విధానాలతో రాజకీయ నాయకులకు, అధికారులకు లంచాలు ఇచ్చి పనులు దక్కించుకున్న కేసులో అధానీని అరెస్ట్ చేసి తక్షణం విచారణ జరిపించాలని సిపిఐ నియోజక వర్గ కన్వీనర్ కోమారి నందయ్య, మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు డిమాండ్ చేశారు. సోమవారం డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అదాని గ్రూపు కంపెనీలు తప్పుదారిన పనులు పొందడం జరిగిందని అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆదానిపై అవినీతి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలో జరిగిన విద్యుత్తు ఒప్పందాల కొనుగోలు దాదాపు 1750 కోట్ల రూపాయలు మన రాష్ట్రానికి చెందిన అప్పటి ముఖ్యమంత్రికి ఇచ్చి విద్యుత్తు ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వానికి ఈ ముడుపులు అందినట్లు అమెరికా కోర్టు ఆరోపణలు చేయడం కూడా జరిగిందన్నారు. ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు 25 సంవత్సరాల పాటు లక్షల కోట్ల రూపాయల భారం పడుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో ఇప్పటికీ అదాని గ్రూపు పలు ఒప్పందాలు చేసుకోవడం జరిగింది అని వాటన్నింటిపైనా కూడా విచారణ జరిపి అవసరమైతే ఆ పనులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాని కూడా విచారించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్జీ దారులను అవస్థలపాలు చేయవద్దు - ఇంటూరి

విశాలాంధ్ర - ఉలవపాడు :వివిధ సమస్యలపై మండల రెవెన్యూ కార్యాలయానికి అర్జీలు సమర్పించిన అర్జీదారులను అవస్థల పాలు చేయవద్దని, అర్జీల పరిష్కారం సాధ్యమైనంత వేగంగా చేసి, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా తహసిల్దార్ వ్యవహరించాలని, తద్వారా ప్రభుత్వం పై మరింత విశ్వసనీత ప్రజలకు ఏర్పడుతుందని, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మండల తాసీల్ధార్‌కు వివరించారు.సోమవారం ఆయన ఉలవపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, గతవారం తహసిల్దార్ కార్యాలయానికి ప్రజలు అందజేసిన వివిధ అర్జీలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు క్షుణంగా పరిశీలించారు. స్వల్ప సమస్యలున్న అర్జీలను వేగంగా పరిష్కరించాలని సమస్య తీవ్రతను బట్టి అర్జీలను వెనువెంటేనే పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

ఆదాని అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి :సిపిఐ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :ఆదాని అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని, గౌతం అదానిపై అమెరికా న్యాయస్థానంలో కేసు నమోదైనందున కేంద్ర ప్రభుత్వం గౌతం ఆదానిని వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ పి మాల కొండయ్య హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, బూసి సురేష్‌బాబు, షేక్ హుస్సేన్, మురళి, ఉప్పుటూరి మాధవరావు, ఎండ్లూరి వీరాంజనేయ కుమార్, జడ సునీల్, నత్త రామారావు, కోటేశ్వరరావు, సీతారామయ్య, సుభాన్, దుర్గాప్రసాద్, ఆనంద్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకంపై శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు :మండలంలోని తాళ్ళపూడి గ్రామంలో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు వారి గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా సోమవారంషెడ్యూలు ఉప ప్రణాళికలో పెరటి తోటల పెంపకంపై మహిళలకు శిక్షణా కార్యక్రమం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సమన్వయకర్త డా. జి. ఎల్. శివ జ్యోతి మాట్లాడుతూ రసాయనీ క ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులు వాడుకొని కూరగాయలు పెంచుకొని సమతుల్య ఆహారం తీసుకొని ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఆర్గానిక్ ఎరువులు వాడడం వల్ల వాటి ద్వారా పండించిన పంటలను తినడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా కొంతమంది మహిళలకి కోడి పిల్లలను పంపిణీ చేయటం జరిగింది. వరి పంట రైతులకు జీవన ఎరువులు పంపిణీ చేయటం జరిగింది. రైతులు జీవన ఎరువులు వాడుకొని రసాయన ఎరువుల మోతాదు 25% తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ. రాజ్ కుమార్, ముత్తుకూరు మండల వ్యవసాయ అధికారి కె. జ్యోత్స్న రాణి, కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు శాస్త్రవేతలు డా. ఆర్. సుజాత , కె. కిరణ్ కుమార్ రెడ్డి , గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.